మన ప్రజా అక్షర న్యూస్

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...

TEL TEL - 20684









DIGITAL DAILY NEWS PAPER | 28 శుక్రవారం, మార్చి 2025 | సంపుటి:02 | సంచిక :36 | పేజీలు :08

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM , VIJAYAWADA, VISHAKAPATNAM, TIRUPATHI

2 లో

# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

- కక్షసాధింపు చర్యలు తీసుకుంటే జైల్లో ఉండేవారు
- నాపై కక్షతో బిడ్డ పెళ్లికి బెయిల్‌పై వచ్చేలా జైల్లో పెట్టారు
- తెలంగాణను అప్పులకుప్ప చేసి అప్పగించారు
- అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది
- కాళేశ్వరం పేరుతో డబ్బులు వృధా చేశారు
- కెటిఆర్ కక్షసాధింపు వ్యాఖ్యలపై సిఎం రేవంత్ ఆగ్రహం



తెలంగాణలో దంచికొడుతున్న ఎండలు.. మూడు జిల్లాలకు


# ఆరెంజ్ అలెర్ట్..

తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.


## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం

2 లో



## హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలని సూచన




**హైదరాబాద్,మార్చి27(ప్రజా అక్షరం):** హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లో భూసేకరణ చేస్తే అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు...





## అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన

ఆర్థికశాఖ మంత్రి భట్టి

బడ్జెట్ వివరాలను వివరించిన సర్కార్

2 లో

## వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?



మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.

దొడ్డువడ్లకు 500 బోనస్ ఎక్కడ పోయింది

బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది

ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కెటిఆర్

మిగతా 2 లో

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవాభావం

**గోదావరిఖని మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2, 3 ల ఆధ్వర్యం లో 4 వ రోజు ఎన్ ఎస్ ఎస్ క్యాంపు లో భాగంగా ప్రహరీగోడ సరిచేయడం జరిగిందని కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాల ద్వారా సమాజం లో సేవ భావాలను పెంపొందించే అవకాశం ఉందని,ఇంత మంచి కార్యక్రమానికి తమ పాఠశాలను ఎన్నుకోవడం,ఎన్నుకుని శుభ్రం చేయడం ఆనంద దాయకమని ప్రభుత్వ ప్రాథమిక మండల పరిషత్ పాఠశాల హెడ్ మాస్టర్ కొమ్ము సమ్మయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ సాంబశివ రావు, యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నరేష్, యూనిట్-3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కిరణ్మయి, డా. సురేష్, డా. రామ కృష్ణ, డా. సుబ్బారావు , శ్రీనివాస్ పూదరి మరియు ఇతర అధ్యాపక అద్యాపకేతరులు పాల్గొని విజయవంతం చేశారు.




# నీటి ఎద్దడి సమస్యకు నిధులు కేటాయించాలి:

## ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు మార్చి 27**

**( ప్రజా అక్షరం స్టేట్ బ్యూరో):-**




అసెంబ్లీ లో గురువారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నీటి సమస్య పై మాట్లాడారు.గ్రామాలలో సర్పంచులు ఎంపిటిసిలు లేకపోవటం వల్ల నీటి ఎద్దడి ఎక్కువైందన్నారు.మన ప్రభుత్వం లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో విలేజ్ సెక్రటరీ లకు కొన్ని నిధులు ఇవ్వాలని దీని ద్వారా మంచినీటి ఎద్దడి తిరుతుందన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని.గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు మంజూరు చేయాలని కోరారు.నీటి ఎద్దడి కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.భక్తులు ఎక్కువగా వచ్చే ప్రాంతం కావున నీటి సమస్యను పరిష్కరించాలన్నారు..మిషన్ భగీరథ కోసం 210 కోట్ల తో మిషన్ భగీరథ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని.ఈ పనులను తొందరగా ప్రారంభించాలని ఈ సందర్భంగా కోరారు.

# సరిహద్దు ప్రాంతంలో నార్కోటిక్ జాగిలాంతో తనిఖీలు

## :- జైపూర్ ఎసీపి వెంకటేశ్వర్లు

**గోదావరిఖని మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ కి ఉత్తర్వుల మేరకు మంచిర్యాల జోన్ అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ రాపని పల్లి వద్ద జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. రామగుండం కమీషనరేట్ పరిధి నుండి మహారాష్ట్ర వైపు మరియు అదేవిధంగా అక్కడ నుండి చెన్నూరు వైపు ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా నార్కోటిక్ ఎనాలిసిస్ డాగ్ ద్వారా, మరియు పోలీస్ సిబ్బందితో అన్ని వాహనాలను, వారి సామాగ్రిని పరిశీలించడం జరిగింది. గంజాయి రహిత ప్రాంతగా మార్చడాని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ, ఆకస్మికంగా తనిఖీలు, పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, ప్రజల్లో అవగాహన కల్పింస్తుదని, గంజాయి అక్రమ రవాణా పై స్పెషల్ డ్రైవ్ లు,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని ఏసీపీ అన్నారు.ఆకస్మిక తనిఖీలలో చెన్నూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, కోటపల్లి ఎస్ ఐ రాజేందర్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు టిఎస్ఎస్పి సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పరిశ్రమల స్థాపనను అడ్డుకుంటున్న విపక్షం

## అసెంబ్లీలో సభ్యుల తీరుపై మండిపడ్డ శ్రీధర్ బాబు

**హైదరాబాద్,మార్చి27(ప్రజా అక్షరం):**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల చివరి రోజున సభలో తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రతిపక్షాలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించే ప్రయత్నంలో ప్రభుత్వంపై అవరోధాలు సృష్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఆ ఘటన వెనుక బీఆర్ఎస్ నేతలే ఉన్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టి భూసేకరణను అడ్డుకున్నారని అన్నారు. ఫార్మా పరిశ్రమల ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయని తెలిసినా, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసేందుకు ప్రతిపక్షాలు అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకుంటు-న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ప్రతిపక్ష కాంగ్రెస్ హయాంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి నెరవేర్చుతున్నామని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందని శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కుదరకుండా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఈ అంశంపై స్పందిస్తూ, బీఆర్ఎస్ హయాంలో ఫార్మాసిటీ-కోసం రైతుల భూములను బలవంతంగా లాక్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒకేచోట 144 ఫార్మా కంపెనీలను స్థాపిస్తామని చెప్పిన బీఆర్ఎస్, ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. అయితే అప్పటి ప్రతిపక్ష నేతలుగా తాము ఫార్మాసిటీ-కి వ్యతిరేకంగా పోరాటం చేయలేదని కూడా ఆయన స్పష్టంగా తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్,మార్చి27(ప్రజా అక్షరం:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో వాడి వేడిగా చర్చ పరస్పర విమర్శలకు దారితీసింది. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా మునుపెన్నడూ లేని స్థాయిలో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల తూటాలు పేలాయి. సీఎం రేవంత్ రెడ్డి.. కేటీఆర్ మధ్య పరస్పర విమర్శలు చోటుచేసుకున్నాయి. తొలుత మాట్లాడిన కేటీఆర్.. ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. కేటీఆర్‌కు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. కక్ష సాధింపులకు పాల్పడితే కేటీఆర్ కుటుంబం అంతా జైల్లోనే ఉండేదన్నారు. కక్ష సాధింపు చర్యలు చేపట్టాల్సిన అవసరం తమకు లేదని.. దేవుడు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు.కక్ష సాధింపుల ఆలోచన ప్రభుత్వానికి లేదు. కక్ష సాధింపులకు పాల్పడితే మీరంతా చంచల్‌గూడ జైల్లోనే.. చర్లపల్లి జైల్లోనే ఉండేవారు. సలహాలు ఇస్తారనుకుంటే.. ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారు. అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే రూ. 500 ఫైన్ వేస్తారు. కానీ, ఎంపీగా ఉన్న తనను చర్లపల్లి జైలుకు పంపారు. జైల్లో నిద్రలేని రాత్రులు గడిపాను. డిటెన్షన్ సెల్లో 16 రోజులు నన్ను నిర్బంధించారు. రాత్రిపూట లైట్లు-ఆపమని అడిగినా.. జైలు సిబ్బంది ఆపేవారు కాదు. ఎందుకని అడిగితే.. పై నుంచి ఆదేశాలు ఉన్నాయనేవారు. రాజకీయ కక్షసాధింపులు చేసింది మీరు. నా బిడ్డ పెళ్లికి కూడా మధ్యంతర బెయిల్‌పై వచ్చి వెళ్లా. కక్ష సాధింపు మీదా నాదా పైనుంచి దేవుడు అన్నీ చూస్తాడని వేచి చూశా. నేను ప్రమాణస్వీకారం చేసిన రోజే.. వాళ్లు ఆస్పత్రి పాలయ్యారు. నేను కక్ష సాధింపులకు పాల్పడితే మీ కుటుంబం అంతా జైలుపాలే. ఇప్పటివరకు మేం అక్రమ కేసులు పెట్టలేదు. కేటీఆర్, కేసీఆర్‌ను జైల్లో వేయాలని చాలా మంది మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, అక్రమ కేసులు పెట్టి వాళ్లను జైలుకు పంపే కక్షపూరిత రాజకీయాలు చేసే వ్యక్తిని కాదని రేవంత్ అన్నారు. భారాస మొదటి విడత ప్రభుత్వం కేవలం రూ.13 వేల కోట్లు-రుణమాఫీ చేసింది. తొలి విడత రుణమాఫీకి ఐదేళ్లు తీసుకున్నారు. రెండోసారి గెలిచాక రుణమాఫీని అసలు పూర్తే చేయలేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం రూ.11 వేల కోట్లు- మాఫీ చేశారు. నాలుగేళ్ల తర్వాత రుణమాఫీ చేసినందుకు వాటికి వడ్డీ రూ.8,500 కోట్లకు పైగా అయ్యింది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.26వేల కోట్లు- రుణమాఫీ చేశాం. ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకొని రైతుబంధు కూడా వేయలేదు. భారాస ఎగవేసిన రైతుబంధు రూ. 7,625 కోట్లు మేం చెల్లించాం. వరి వేస్తే ఉరే అని మాజీ సీఎం స్వయంగా బెదిరించారు. మేం మాత్రం వరి వేసిన వారికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చాం అని రేవంత్ తెలిపారు.ప్రాజెక్టుల కోసం పేదల భూములు తీసుకున్న కేసీఆర్.. వాళ్ల బంధువుల భూములు మాత్రం తప్పించారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు దిగువన ఉన్న రైతులు అందోళన చేయలేదా? అని ప్రశ్నించారు. 14 గ్రామాల ప్రజలను పోలీసులతో కొట్టించి బలవంతంగా భూసేకరణ చేశారన్నారు. ప్రాజెక్టు వద్ద ఎవరికి భూములు, ఫామ్‌హౌజ్‌లు ఉన్నాయో నిజనిర్ధారణ కమిటీ-వేద్దామా? కేసీఆర్ ఫామ్‌హౌజ్ చుట్టూ కాలువలు తీసినట్లు నిరూపిస్తాను. నేను భూసేకరణను వ్యతిరేకించలేదు.. పరిహారం చెల్లించాలని ధర్నాలు చేశాను. కమీషన్ల కోసం ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేశారు. రూ.36వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి.. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారు. కాళేశ్వరం అవినీతి విషయంలో త్వరలోనే వీళ్లు జైలుకు వెళ్తారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని ఏకసభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందని రేవంత్ అన్నారు. అసలు బీఆర్ఎస్‌కు ఉచిత కరెంట్‌తో ఏం సంబంధం.. రాష్ట్రంలో ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. రైతుల ఉచిత కరెంట్ కోసం రూ.33వేల కోట్లు- ఖర్చు చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో చేయని పనులు.. మేం 10 నెలల్లో చేశాం. తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్ర అప్పు రూ.72వేల కోట్లు-. కార్పొరేషన్ అప్పులు కూడా కలిపితే రూ.90 వేల కోట్లు-. ఈ పదేళ్లలో అప్పులే రూ.3.50లక్షల కోట్లు దాటింది. మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పు రూ.6.69 లక్షల కోట్లు-. ఇతర బకాయిలతో కలిపి రూ.7.05 లక్షల కోట్లు-. పెండింగ్ బిల్లులే రూ.40వేల కోట్లు పెట్టిపోయారు. మేం 15 నెలల్లో రూ.1.58లక్షల కోట్ల అప్పు చేశాం. కొత్తగా చేసిన అప్పులో రూ.1.53లక్షల కోట్లు- పాత అప్పులకే చెల్లించాం. కాళేశ్వరంపై రూ.70,490 కోట్లు అప్పు తీసుకొచ్చారు. కూలిపోయిన ఆ ప్రాజెక్ట్‌కు రూ.5వేల కోట్లకు పైగా చెల్లించాం. గత సీఎం డాక్టర్, ఇంజనీర్, డిజైనర్ నేనే అంటూ కాళేశ్వరం కట్టారు. ఇంజనీర్లు చెప్పినా వినకుండా.. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్ట్ కట్టారు. ఏడో వింత అంటే మూడేళ్లకే పనికిరాకుండా పోయింది. ఇప్పుడు నీళ్లు నిలిపితే కూలుతుందని నిపుణులు చెబుతున్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే.. తెలంగాణలో వరి దిగుబడి పెరిగిందని అంటూ కెటిఆర్ పై విరుచుకు పడ్డారు.

# అసెంబ్లీలో కాగ్ నివేదికను పవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి భట్టి

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్, మార్చి27(ప్రజా అక్షరం):**

అసెంబ్లీ సమావేశాల్లో చివరిరోజు రేవంత్ రెడ్డి సర్కారు గురువారం కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం పరిధి పెరిగినట్లు తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు ఖర్చు చేసినట్టు కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు చెల్లింపులు జరిగాయని, 11% పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లుగా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లుగా కాగ్ నివేదికలో వెల్లడైంది.

# నిరూపిస్తారా?

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,మార్చి27(ప్రజా అక్షరం:**

కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు
చూస్తున్నారు.

బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంకా చాలా ఉన్నాయి.. -క్రైమ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. వ్యవసాయ విస్తరణ అధికారులను, పోలీసులను సస్పెండ్ చేశారు.. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ-ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిండే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట- విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.

# పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

మొదటి పేజీ తరువాయి

**నల్గొండ, మార్చి27(ప్రజా అక్షరం):**

నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షలో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

# అర్ధరాత్రి వేళలో పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీ

గోదావరిఖని మార్చి 27

(ప్రజా అక్షరం ప్రతినిధి):-

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్. బుధవారం అర్ధరాత్రి పెద్దపల్లి లోని సాగర్ రోడ్డు ప్రాంతం లో పెద్దపల్లి పోలీస్ వారు నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ను, ఎల్లమ్మ చెరువు కట్ట ప్రాంతం, మున్సిపాల్ కాంప్లెక్స్ ఏరియా ప్రాంతాలను మరియుపట్టణంలో ని ఏటీమ్ సెంటర్ లను ఆకస్మికంగా సందర్శించారు. అర్ధరాత్రి సమయంలో బయట తిరుగుతున్న వారిని ఆపి వారితో మాట్లాడడం జరిగింది. ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తోపాటు, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా తిరిగే వారి గురించి, గంజాయి, మద్యం సేవించే తిరిగే ఆకతాయిల గురించి, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద నుండి డ్రోన్ ద్వారా ఆ చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో ఎవరైనా ఉన్నారా అని పరిశీలించడం జరిగింది. ఎటిఎం సెంటర్ లను సందర్శించి అలారం సిస్టమ్, సిసి కెమెరాల పని తీరు, ఇతర భద్రత విషయాలపై సెక్యూరిటీ గార్డ్ తో మాట్లాడి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బ్యాంకులలో అలారం సిస్టం, సీసీ కెమెరాలు పనితీరు, సెక్యూరిటీ గార్డ్స్, ఇతర భద్రత పరమైన ఏర్పాట్లు అని సరిగా ఉన్నాయా లేదా అనేది స్వయంగా వెళ్లి తనిఖీ చేసి సంబందించిన అధికారులతో మాట్లాడి



భద్రత చర్యలు సరిగా లేని బ్యాంకు లలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని అధికారుల ను ఆదేశించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# నేడు కౌకుంట్లలో కాంగ్రెస్ పార్టీ సమావేశం..

దేవరకద్ర, మార్చి 27 (ప్రజా అక్షరం న్యూస్)



దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సూచన మేరకు జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిసు న్నామన్నారు. జై బాబు, జై భీమ్, జై సమ్మిధాన్ ఆవశ్యకతను బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ అంశాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ఉద్దేశంతోనే ఈ సమావేశాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని మాదిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.

# డాక్టరేట్ అవార్డు గ్రహీతకు సన్మానించిన మాజీ ఎమ్మెల్యే..

-స్వచ్ఛంద సేవకుడు ఉస్కిల్ల వెంకట్రాములను

అభినందించిన మాజీ ఎమ్మెల్యే..

దేవరకద్ర, మార్చి 27

(ప్రజా అక్షరం న్యూస్)

గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన మహబూబ్ నగర్ దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ, స్వచ్ఛంద సేవకుడు ఉష్కిల్ల వెంకట్రాములను గురువారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గత కొంతకాలంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో ముందుండి దాదాపు 10 సంవత్సరాలుగా రాజకీయాల్లో గాని, సమాజసేవలో గాని ఎంతోమందికి నిస్వార్ధంగా మానవత్వ హృదయంతో పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివేందుకు తనవంతుగా వెంకట్రాములు ఆర్థిక సహాయం అందజేస్తూ వస్తున్నారు. దీనికి గుర్తింపుగా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు తమిళనాడు రాష్ట్రంలోని ఊటీ సిటీలో ఉస్కిల్ల వెంకట రాములు కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వెంకట్రాములను ఘనంగా



సన్మానించారు. ఇకముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్నలను పొందాలని మాజీ ఎమ్మెల్యే ఆల సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే..

దేవరకద్ర, మార్చి 27 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం జరిగిన పలు శు భకార్యాలలో దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దశరథ్ రెడ్డి కూతుర్లు నివృత్తి రెడ్డి, ధృతి రెడ్డిల పట్టుచీర కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొని వారిని ఆశీర్వదించారు. అలాగే దేవరకద్ర మండలం చినరాజమూర్ లో రాజు మనవడి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఆ బాలుడ్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బౌఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిస్వార్థ క్రీడా సేవాపరుడు విశ్రాంత పిటిపి బి. గోపాలం

సంగం బండ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జాతీయ స్థాయి క్రీడాకారులచే ఘన సన్మానం

వివిధ క్రీడలలో రాష్ట్ర స్థాయి క్రీడలకు 32, జాతీయ స్థాయి క్రీడలకు 10మంది పాల్గొనే విధంగా కోచింగ్ ఇచ్చిన గోపాలం

నారాయణపేట, మార్చి 27

(ప్రజా అక్షరం ప్రతినిధి)

క్రీడలే తన శ్వాసగా, గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాల్లో క్రీడా నైపుణ్యం నింపడమే తన ముందు ఉన్న లక్ష్యంగా, ఉద్యోగరీత్యా పిఈటిగ పదవీ విరమణ పొంది పదేళ్లు దాటిన ఇంకా తనలో క్రీడా సత్తువ ఉన్న నేపథ్యంలో మక్తల్ పట్టణంలో క్రీడలకు జీవం పోస్తూ ఉన్నాడు క్రీడా వీరాభిమాని, నిస్వార్థ క్రీడా సేవపరుడు విశ్రాంత పిటిపి బి. గోపాలం. అట్టి గోపాలం సేవలను ఉపయోగించుకున్న సంఘం బండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జాతీయస్థాయి రాష్ట్రస్థాయి క్రీడాకారులు గురువారం పాఠశాల ఆవరణలో బి.గోపాలమును ఘనంగా సన్మానించారు. మక్తల్ మండలం సంగం బండ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులకు గత ఐదు నెలల్లో వివిధ క్రీడల్లో ఉదయం, సాయంత్రం కోచ్ గా బి. గోపాలం బాలికలకు ఉచితంగా మెరుగైన క్రీడా మెలకువలను నేర్పించి ,వివిధ క్రీడలలో రాష్ట్ర స్థాయి క్రీడలకు 32 మందిని, జాతీయ స్థాయి క్రీడలకు 10మందిని పాల్గొనే విధంగా, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఏ గురుకుల పాఠశాల సాధించని విజయాలు సాధించుటకు కృషిచేసి, సంగం బండ గురుకుల పాఠశాల క్రీడారంగంలో కీర్తి ప్రతిష్టలు పెంచినందుకు గోపాలం చేసిన కృషి అమోఘం అనర్గలం అని చెప్పక తప్పదు. అలాగే జోనల్ స్థాయి క్రీడల్లో ఛాంపియన్షిప్ సాధించుటకు బాలికలకు మెరుగైన శిక్షణ ఇచ్చి తోడ్పాటు అందించినందుకు, సంఘం బండ గురుకుల పాఠశాలలో కోచ్ బి.గోపాలంను ప్రిన్సిపల్ చంద్రకళ, జాతీయ స్థాయిలో బంగారు ,వెండి పథకాలు, ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థినులు ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం 42 మంది రాష్ట్ర జాతీయస్థాయి క్రీడాకారిణులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి, శాలువతో ప్రిన్సిపల్ చంద్రకళ, బి .గోపాలం, ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ మా బాలికలు 42 మంది రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొని, ప్రశంసా పత్రాలు పొందుటకు పూర్తి సహకారం అందించిన బి.గోపాలమును అభినందిస్తూ, సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ధన్యవాదములు తెలిపారు. విద్యార్థినులు శివమణి, చందన ,శిరీష ,కవిత మాట్లాడుతూ మేము క్రీడల్లో రాణించడానికి గోపాల్ సార్ కృషి చాలా ఆమోగమని, రోజు చలికాలంలో కూడా స్వెటర్ లేకుండా సమయానికి వచ్చి మాకు ఫిట్నెస్ కొరకు ఎక్సర్సైజ్ చేయించి క్రీడా మెలకువలను నేర్పుతూ మమ్ములను జాతీయస్థాయికి పంపినారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన



కార్యదర్శి రమేష్ కుమార్, పీఈటీలు శ్రీలత, దేవకమ్మ ,వైస్ ప్రిన్సిపల్ కౌసల్య, సుధాకర్ రెడ్డి, లియాక త్ ,వంశీకృష్ణ, రవికుమార్ ,తిరుపతమ్మ, పవిత్ర ,శారద, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

# విరాళాల దాత.. సుఖీభవ...

దేవరకద్ర, మార్చి 27 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ సద్గురు ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయానికి గురువారం దాతలు విరాళాలను అందజేశారు. గత కొన్ని నెలలుగా దేవాలయాల శిఖరాలు.. పునఃనిర్మాణాల కోసం దాతలు ముమ్మరంగా తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలం పుట్టపల్లి గ్రామానికి చెందిన తుమ్మల గీత, తుమ్మల రాంరెడ్డి కుటుంబ సభ్యులు దేవాలయానికి 15,399 రూపాయల విరాళాన్ని దేవస్థానం పూజారి నాగరాజు స్వామికి అందజేశారు. అలాగే దేవరకద్ర కు చెందిన కీర్తిశేషులు వీరనాగురు దేవమ్మ భర్త కీర్తిశేషులు పెద్ద శాసన్న గారి జ్ఞాపకార్థం తమ వంతు విరాళంగా వారి కుమారుడు వీరనాగూరు కృష్ణయ్య దేవాలయానికి రూ. 12,116 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయానికి విరాళాలను అందజేసిన కుటుంబాలకు స్వామివారి ప్రసాదాలను అందజేసి అర్చకులు ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్




నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాద్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని అన్నారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

# అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా అడవుల సంరక్షణ దినోత్సవం వేడుకలు

**విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యతను వివరించిన ఉపాధ్యాయులు**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

నారాయణపేట, మార్చి 27

(ప్రజా అక్షరం ప్రతినిధి )

నియోజకవర్గ కేంద్రమైన భక్తులు పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అడవుల సంరక్షణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు అడవుల ప్రాముఖ్యతను గురించి తెలుపుతూ ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థుల యొక్క నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకర్షించాయి. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి పాల్గొని చెట్లు అడవులపై చెబుతూ ప్రతి విద్యార్థి కూడా ఒక చెట్టును నాటాలి దాన్ని పెద్ద చేసి కాపాడుకునే బాధ్యతను కూడా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు రమేష్, పాఠశాల అడ్వైజర్ భాస్కర్, ఉపాధ్యాయులు యూనిస్ కుమార్ అర్చన పి ఈ టి జగదీశ్వర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






మన ప్రజా అక్షరం
ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
28 శుక్రవారం, మార్చి 2025

# ఏఐటియుసి ఆర్జీ వన్ డిపార్ట్మెంట్స్ ఇన్చార్జిగా సయ్యద్ సోహెల్

**గోదావరిఖని మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**



గుర్తింపు సంఘం ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ డిపార్ట్మెంట్స్ ఇంచార్జీ గా బ్రాంచి ఆఫీస్ బేరర్ సయ్యద్ సోహెల్ ని నియమించడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఒక సంయుక్త ప్రకటన లో పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యవర్గ సమావేశంలో నిర్ణయం జరిగిందని వారు పేర్కొన్నారు. మార్చి 22 న జరిగిన సమావేశంలో కేంద్ర కమిటీ అద్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై అతని నియామకాన్నీ నిర్ణయించారని వారు తెలిపారు. సయ్యద్ సోహెల్ ఆర్జీ వన్ ఓసిపి 5 లో పిట్టర్ గా విధులు నిర్వహిస్తూ,ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీకి ఆఫీస్ బేరర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.సయ్యద్ సోహెల్ ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 మరియు డిపార్ట్మెంట్లకు ఇంచార్జ్ గా వ్యవహరిస్తూ కార్మికులకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళేందుకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కి అనుసంధానంగా ఉంటాడని వారు పేర్కొన్నారు.

# మార్చి 31 లోగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను చెల్లించండి

### :- నగరపాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ

**గోదావరిఖని మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

ఆర్థిక సంవత్సరం 2025-26 కు సంబందించి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు లను మార్చి 31 లోగా అన్ని వ్యాపార సంస్థలు చెల్లించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ,రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 1, 2025 నుండి 25 శాతం అపరాధ రుసుం అమలవుతుందని తెలిపారు. కావున వ్యాపారులు అపరాధ రుసుముల బారిన పడకుండా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని కోరారు.




# నేడు డి పి ఆర్ ఓ కార్యాలయంలో అక్రిడేషన్ రెన్యువల్ స్లిప్పులు ఇవ్వబడును

### డి పి ఆర్ ఓ ఎంఏ రషీద్

**నారాయణపేట, మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి )**



జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు అందరికీ ఈనెల 28వ తేదీన శుక్రవారం రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అక్రిడిటేషన్ కార్డు రెన్యువల్ స్లిప్పులు ఇవ్వనున్నట్లు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు. రెన్యువల్ స్లిప్పు కొరకు అక్రిడిటేషన్ ఓరిజనల్ కార్డు తీసుకుని రావాలని ఆయన సూచించారు. రెన్యువల్ స్లిప్ కార్డుకు అంటించిన తదుపరి అక్రిడిటేషన్ కార్డు జీరాక్స్, పాత బస్ పాస్ తీసుకొని ఆర్టీసీ డిపో కి వెళ్లి బస్సు పాసు రెన్యువల్ చేయించుకోవాలని డి పి ఆర్ ఓ ఈ సందర్భంగా తెలియజేశారు.

# జడల యశిల్ గౌడ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ముస్లింలకు నిత్యావసర కిట్ల పంపిణీ

**భువనగిరి రూరల్ మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి)**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు సామాజిక వేత్త, బి ఆర్ ఎస్ జిల్లా యువ నాయకులు జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ సహకారంతో భువనగిరి మండలం ముత్తి రెడ్డి గూడెం, బస్వపూర్ గ్రామాల్లో మాజీ గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల కిట్లను అందజేసేందుకు సహకరించిన జడల యశిల్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపిన మైనారిటీ లు. వారు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమం చేయాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు,మాజీ వార్డు సభ్యులు,గ్రామస్తులు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## ఓల్డ్ బోయిన్పల్లి ప్రజలకి అందుబాటులో

# “సిరీన్ కేరళ ఆయుర్వేదిక్ సెంటర్”









**ఓల్డ్ బోయినపల్లి, సికింద్రాబాద్ (మన ప్రజా అక్షరం ప్రతినిధి )**

ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్లో గల రాజ రాజేశ్వరి నగర్లో సిరీన్ కేరళ ఆయుర్వేదిక్ సెంటర్” ఏర్పాటు చేయడం జరిగింది.సిరీన్ సీనియర్ లివింగ్ కేర్”సెంటర్ నిర్వాహకులు థామస్ గారు మరియు కేరళ వైద్య బృందంతో కలిసి ప్రజలకు ఆయుర్వేదిక్ సేవలు అందించేలా సెంటర్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ గారు ప్రారంభించడం జరిగింది, అనంతరం ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి సెంటర్ ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి మరియు చుట్టూ పక్కలా ప్రాంత ప్రజలు సిరీన్ సీనియర్ లివింగ్ కేర్ సెంటర్ సేవలు ఉపయోగించుకోవాలని కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ గారు కోరారు. ఈ కార్యక్రమంలో BRS సీనియర్ నాయకులు కర్రె జంగయ్య గారు వార్డ్ మెంబర్ బాబు అన్నగారు కనకదాస్,మల్లేష్ యాదవ్ ఆయుర్వేదిక్ సెంటర్ నిర్వాహకుల కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా సమావేశం

**గోదావరిఖని మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

గురువారం హైద్రాబాద్ ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద గల సూర్యనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ (టాస్కా)మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టాస్కా రాష్ట్ర అధ్యక్షులు బి.నరసింహ రావు, జిల్లా కార్యదర్శి పి.ఎస్.ఎన్ చౌదరి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు తోట రంగయ్య పాల్గొన్నారు.ఈ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు నరసింహ రావు మాట్లాడుతూ వయోధికుల పోషణ,రక్షణ చట్టం-2007 ప్రాధాన్యత గురించి వివరించారు.అలాగే ప్రభుత్వాలు వయోధికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నామని, వయోధికులందరు చైతన్యం చెంది హక్కుల గురించి ప్రశ్నించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ప్రసంగిస్తూ వయోధికులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ,ఉచిత న్యాయ సలహా విభాగం ఏర్పాటు చేయాలని, నగరంలోని ఓల్డ్ ఏజ్ హెూమ్ లలో ఉన్న వయోధికుల స్థితి గతుల గురించి సమీక్ష జరపాలని, బస్ షెల్టర్స్ నిర్మించాలని ఆర్టిసి అధికారులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ తరపున వినతి పత్రం సమర్పించాలని సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఇతర రంగ పెన్షనర్స్ సమస్యల పట్ల ఉద్యమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి



ఆళవందార్ వేణు మాధవ్, సంయుక్త కార్యదర్శి గీస కనకయ్య, కొట్టే మల్లయ్య, ఎం.రాజా నర్సు, చుక్కల నర్సయ్య, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, రాజు,జి.వి.రాజీ రెడ్డి తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ లో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ.

**ప్రయాణికులు ఉదయం, సాయంత్రం మాత్రమే వారి ప్రయాణం కొనసాగించాలని విజ్ఞప్తి.**

**- వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్.**

**దౌల్తాబాద్ మార్చి 27(ప్రజా అక్షరం )**

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వచ్చిపోయే ప్రయాణికులకు వేసవికాలం సందర్భంగా మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ప్రయాణికులను ఉద్దేశించి జిల్లా ఆర్యవైశ్య మహిళ విభాగం అధ్యక్షురాలు పబ్బ మాధవి మాట్లాడుతూ భానుని ప్రతాపానికి ప్రజలు ఇబ్బందులు పడడం చూడలేక ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా క్రమం తప్పకుండా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. భానుని ప్రతాపం తీవ్రంగా చూపడం మూలంగా కొంతమంది మహిళలు చిన్నపిల్లలు సొమ్మసిల్లి పడిపోవడం బాధాకరం అనిపించింది .ప్రతి ఒక్కరూ వారి, వారి ప్రాంతాలలో ఎంతోకొత్త వారి సొంత డబ్బులతో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం మూలంగా నిరుపేద ప్రయాణికానికి కొంత ఊరట కలుగుతుందన్నారు. వాతావరణంపై అవగాహన కలిగి ఉన్నవారు. ఉదయం, సాయంత్రం సమయాలలో ప్రయాణాన్ని కొనసాగిస్తారు. వాతావరణం పై అవగాహన లేని నిరుపేద కుటుంబీకుల కు సొంత వాహనాలు లేకపోవడం మూలంగా పూర్తిస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నమ్ముకొని వారి అవసరాన్ని నిమిత్తం ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పటికీ ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు ఎక్కడ మూలంగా సమయపాలన అటు ఇటు కావడంతో ప్రయాణికులు చేయవలసిన సమయానికి గమ్యాన్ని చేరలేక అవస్థలు పడుతున్నారన్నారు. అదే మాదిరిగా యువజన సంఘాల నాయకులు వారి వారి గ్రామాలలో మజ్జిగ , లేదా చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే వచ్చిపోయే ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని యువజన సంఘాల సభ్యులను విజ్ఞప్తి చేశారు. మన దౌల్తాబాద్ మండలంలో




ఎప్పుడు నమోదు కానంత ఉష్ణోగ్రతలు నమోదు కావడం మూలంగా ప్రజలు తీవ్రమైన అవస్థలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్, సెక్రటరీ అయిత చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గంప రవి, పబ్బ అశోక్ గుప్తా, జాయింట్ సెక్రటరీ శ్రీరామ్ చంద్రం, పి ఆర్ ఓ మాశెట్టి నరేష్ గుప్తా, జిల్లా బాధ్యులు శ్రీరామ్ అరుణ, పిఆర్ఓ శ్రీరామ్ ప్రణవి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పసుపు నూరి ఆంజనేయులు, పసుపు నూరి పద్మ, మాశెట్టి శ్రీధర్ గుప్తా, మాశెట్టి నవ్య,గంప మమత తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# భువనగిరి డీసీపీ ఆకాంక్ష యాదవ్ ని సన్మానించిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు

### గ్రామాల్లో స్థానిక సంస్థల ఎలక్షన్ ఉన్నందున పోలీస్ ఏర్పాటు చేయాలని కోరారు పల్లగొర్ల మోదీరాందేవ్

**భువనగిరి మార్చి 27 (ప్రజా అక్షరం స్టేట్ బ్యూరో):-**

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్ ని డిసిపి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బట్టు రామచంద్రయ్య, కొడాలి వెంకటేష్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ఎస్సి ఎస్టి బీసీ అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్అవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డాల్ఫిన్ హెూటల్ స్వర్ణ గిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను




అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు ఈ సమావేశంలో బి ఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సామాజికవేత్త కొడారి వెంకటేష్,ఎడ్ల మహాలింగం,శరత్ యాదవ్, ధనంజన్న, వట్టెం మధు,సాయిరాం, శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు

# యువత స్వయం ఉపాధికి రాజీవ్ యువ వికాసం : జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు పబ్బ మాధవి అశోక్ గుప్తా.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించడం పట్ల ప్రభుత్వానికి ఆర్యవైశ్య మహాసభ సిద్ధిపేట జిల్లా అధ్యక్షురాలు పబ్బ మాధవి అశోక్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాల ప్రజలకు చేయూత అందిచడానికి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కాల్వ సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు.అర్హత ఉన్న ప్రతీ ఒక్కరూ యువవికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాసభ మహిళా మహొూత్స వానికి సిద్ధిపేట జిల్లా నుండి ఆర్యవైశ్య మహాసభ మహిళా సభ్యురాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.






# నారాయణపేట బార్ అసోసియన్స్ అధ్యక్షులుగా ఐదవ సారి దామోదర్ గౌడ్ ఎన్నిక

## జనరల్ సెక్రెటరీ చెన్నారెడ్డి

## - బార్ అసోసియేషన్ కోసం నిరంతరం కృషి చేస్తాం

**నారాయణపేట, మార్చి 27**

**( ప్రజా అక్షరం ప్రతినిధి )**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని గురువారం కోర్టు సమదాయంలో జరిగిన బార్ అసోసియేషన్స్ దామోదర్ గౌడ్ అనూహ్య విజయం సాధించారు. ఇటు ఎన్నికల్లో మొత్తం ఓట్స్ 65 పోలుకాగా వీటిలో దామోదర్ గౌడ్ కు 54 ఓట్లు రావడం జరిగింది. ప్రత్యర్థి అభ్యర్థి అయిన రఘువీర యాదవ్ కు కేవలం 11 ఓట్లు మాత్రమే రావడం జరిగింది. దీంతో రఘువీర్ యాదవ్ పై దామోదర్ గౌడ్ 43 ఓట్ల మెజారిటీతో గెలవడం జరిగింది. దామోదర్ గౌడ్ వరుసగా ఇది 5వ సారి బార్ సోసియన్స్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. సరే నూతన బార్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా సంబంధిత న్యాయవా దులందరూ నూతన బాడిని ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ నూతన కమిటీ.... నారాయణపేట కోర్టు నూతన బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా దామోదర్ గౌడ్ ఎన్నికకాల వైస్ ప్రెసిడెంట్ గా నందు నామాజీ, జనరల్ సెక్రెటరీగా చెన్నారెడ్డి, జాయింట్ సెక్రెటరీగా అమీరుద్దీన్, స్పోర్ట్స్ సెక్రటరీగా మజార్ అహ్మద్, లైబ్రరీ సెక్రెటరీగా సురేందర్ చారి, ఎక్స్ ఆఫీసీయో మెంబర్ గా వెంకట్ రాజ్ లు ఎన్నికైనారు. ఇట్టిబాడిలో మొత్తం ఏడు మందితో నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నుకోబడ్డారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు దామోదర్ గౌడ్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కోసం నిరంతరం కృషి చేస్తామని మా మీద నమ్మకంతో గెలిపించిన మా బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.





# విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి....

## - న్యూ శాంతినికేతన్ ప్రిన్సిపల్ భీమ్ రెడ్డి...

## అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**నారాయణపేట, మార్చి 27**

**(ప్రజా అక్షరం ప్రతినిధి)**

ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన ఫేర్వెల్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు సిద్రాం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సా పార్టీ కార్యక్రమాలు అయిన క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని చెప్పారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలను కొనియా డుతూ విద్యార్థుల్లోని సృజ నాత్మక శక్తికి, ప్రతిభకు, సాంస్కృతిక కార్యక్రమాలు అద్దం పడతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ గౌడ్, ప్రభావతి, రాధిక, అరుణ, అనిత, లక్ష్మి తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి...!!

**జనగామ, మార్చి 27**

**(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జనగామ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు జనగామ పట్టణంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం స్థానిక జనగామ ఆర్డీవో గోపి కృష్ణకి అందజేయడం జరిగింది... అనంతరం జరిగిన కార్యక్రమానికి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని... అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడం... కొత్త పెన్షన్లు... ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వల్ల ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందని వారన్నారు. ఎవరైనా చనిపోతే ఆ ఇండ్లలో వేయకుండా డైరెక్ట్ గా స్మశానానికి తీసుకెళ్లి దాన సంస్కారాలు చేసుకుంటున్నారు అని అన్నారు. రేషన్ షాప్ ద్వారా 16 రకాల వస్తువులు ఇవ్వాలి... రైతులకు ఎకరానికి పంట ఎండిపోయిన పంటకు ఎకరానికి 50,000 ఇవ్వాలి... దేవాదుల కాలువ ద్వారా చెరువులు కుంటలు నింపాలి అని అన్నారు. స్థానిక సమస్యలైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ... దోమలు కుక్కలు కోతులు వీటిని నివారించాలని అన్నారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రి హోలియా, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్న వెంకట మల్లయ్య, బొట్ల శ్రావణ్, మంగ వీరయ్య, బూడిది ప్రశాంత్, పాము కుంట్ల చందు, పాము శ్రీకాంత్, నాయకులు సుమ, సౌందర్య, ధరావత్ మహేందర్, మున్సిపట్ల జయ, మల్లేష్, రాజ్, సుధాకర్, ఉపేందర్, ఎర్ర అనిత, కమల, ఆనంద్, సంపత్, హరీష్, వసంత, అనిత, పద్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.



సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి...!!

సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా...!!!

# ట్రాఫిక్ నియంత్రణకు మణుగూరు డిఎస్పీ సూచనలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (ప్రజా అక్షరం) మార్చి 27:**

ఎరిగిపోతున్న ట్రాఫిక్ నియంత్రణ కోసం మణుగూరు డిఎస్పీ ఆఫీసులో మణుగూరు నుండి బీటీపీఎస్ కు వెళ్ళే మార్గంలో ఏర్పడుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ఈరోజు ఉదయం డిఎస్పి రవీందర్ రెడ్డి స్థానిక బిటిపిఎస్ కోల్ ట్రాన్స్పోర్ట్ ఆర్ఐ, సింగరేణి సంస్థ నుండి ఎస్ఓ, మరియు లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు మెంబర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ డ్రైవర్లకు పలు సూచనలు చేయడం జరిగింది. బిటిపిఎస్ గేట్ నుండి 400 మీటర్ల వరకు ఇరువైపులా రోడ్డుకి లారీలు పార్కింగ్ చేయకుండా వారికి ప్రత్యేకంగా ఒక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది. అందుకుగాను బీటీపీఎస్ వారు దానికి అంగీకరించి రోడ్డుమీద పార్కింగ్ చేయకుండా రోడ్డుకి ఇరువైపులా 400 మీటర్ల వరకు ప్రత్యేకంగా వాహనాలు నిలుపుకోవడం కోసం పార్కింగ్ సదుపాన్ని కల్పిస్తామని చెప్పారు. అదే విధంగా లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ వాళ్లకు రాజుపేట క్రాస్ రోడ్ వద్ద నుండి సింగరేణి బొగ్గు లారీలకు అడ్డుగా ఏర్పడకుండా అక్కడ పార్కింగ్ చేయవద్దని, వారికి సూచించిన పార్కింగ్ స్థలంలోనే వాహనాలను పార్కింగ్ చేయాలని రోడ్డు మీద ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను పార్కింగ్ చేయరాదని సూచించారు. ఒకవేళ పార్కింగ్ చేసినట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు ఇబ్బందులు కలకుండా ట్రాఫిక్ ను సరైన రీతిలో వెళ్లేలా చూడాలని లారీ అసోసియేషన్ మెంబర్స్ కు తెలియజేసారు. అదే విధంగా ఇప్పుడు కొత్తగా మణుగూరు లో ఇసుక రీచ్ లో నుండి నిత్యం చాలా లారీలు వెళ్తుంటాయి కాబట్టి దయచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా లారీలను రోడ్డు మీద పార్కింగ్ చేయవద్దని పోలీసులకు సహకరించాలని లేకపోతే చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ నుండి ఎస్ఓ. శ్రీనివాస్, బిటిపిఎస్ నుండి కోల్ ట్రాన్స్పోర్ట్ డి.నాయుడు, లారీ అసోసియేషన్ 14 టైర్స్ 12 టైర్స్ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# సేంద్రియ ఎరువుల పై రైతులకు అవగాహన.

## అన్నదాతలకు అండగా సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు అధిక దిగుబడి సిపిఎఫ్ సంస్థ.

**నర్సంపేట నియోజకవర్గం మార్చి 27 (ప్రజా అక్షరం న్యూస్)**

చెన్నారావుపేట మండలం తూపనగడ్డ తండా గ్రామంలో సెంట్రల్ ఫర్ పీపుల్ ఫారెస్ట్ సమస్త ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎదుగులపై అవగాహన సదస్సు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ . సంతోష్. సౌందర్య ఉమెన్ ట్రైనర్ (చాలా గొప్ప సంస్థ రైతు సోదరులకు ప్మెజీపీ. పమ్మీ మహిళ హాట్. స్య. పమ్మవ్య మహిళలకు ఎంతో ఉప్పు ఉపయోగకరమైన ట్రైనింగ్ మహిళలకు సరైన వేతనాలు గురించి అవగాహన కల్పిస్తూ గత 2 సంవత్సరాలుగా నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ అధిక దిగుబడులు సాధించే కృషి చేస్తున్నారని తెలిపారు. పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయని పేర్కొన్నారు మరియు రసాయన ఎరువులు వాడడం వల్ల క్రమం క్రమంగా భూమిలో భూసారం తగ్గిపోతున్నది పంట దిగుబడి కూడా తగ్గిపోతున్నది సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులు తగ్గించుకోవచ్చు అన్నారు మొక్కలకు కావాల్సిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి అని రైతులకు తెలిపారు మొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్ కింగ్ గేమ్కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్, ఈ కార్యక్రమంలో సౌందర్య ఉమెన్ ట్రీనర్ అగ్రనమిస్ట్ సందీప్. ఎఫ్ ఎఫ్ జాటోత్ స్వరూప బిర్రు రమేష్ గణేష్. రాజు పాల్గొన్నారు



# ఢిల్లీలో జనగామ వాసి బానోత్ గణేష్ కు ఘనసన్మానం...

**జనగామ, మార్చి27( ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

ప్రముఖ ధూమ్ దాం కళాకారుడు, కవి, గాయకుడు... బానోత్ గణేష్ కు ఢిల్లీలో ఘన సన్మానం జరిగింది... ఇండియన్ కరెన్సీ నోట్ల మీద డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేస్తూ... జేరిపోతుల పరశురాం ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద... బుధవారం రోజున తెలంగాణ నుంచి వచ్చిన సుమారు 100 మంది కళాకారులతో... ధూంధాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా పలువురు తెలుగు రాష్ట్ర ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని స్థాపించిన మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ఆనాడు పరాయి పాలనలో ఉన్న మన దేశంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితులని సరిదిద్ది, దేశంలో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్ల మీద తప్పకుండా ముద్రించాలని అన్నారు. అనంతరం ధూమ్ దాం లో పాల్గొన్న కళాకారులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, ఆర్. కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, వకుళాభరణం కృష్ణమోహన్ రావు, అప్పలనాయుడు, ప్రసిద్ధ ధూంధాం కళాకారులు ఏపూరి సోమన్న, వొల్లాల వాణి, చెరుకు మల్లిక, ముక్కెర సంపత్, రామంచ భరత్, రేలారే గంగ తదితర 100 మంది కళాకారులు పాల్గొన్నారు.



## ఆస్తి పన్నుకు వన్ టైమ్ సెటిల్మెంట్ [ ఓ టి ఎస్] పథకం...!

### పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ...!!

### పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి... !!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!

**జనగామ,మార్చి 27(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**



తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని పట్టణ,స్థానిక సంస్థలకు (యు ఎల్ బి) ఆస్తి పన్నుపై 90% బకాయి వడ్డీని మాఫీ చేసే వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓ టి ఎస్) పథకాన్ని విస్తరించిన నేపథ్యంలో ... ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవలిసిందిగా గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆస్తి పన్ను ( ప్రాపర్టీ ట్యాక్స్)పై వన్ టైమ్ సెటిల్మెంట్ చేసుకునే అవకాశం.. ఈ మార్చి 31 వరకు మాత్రమే ఉందని.. వన్టైమ్ సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను చెల్లించే వారికి పన్ను వడ్డీ బకాయిలపై ప్రభుత్వం 90 శాతం రాయితీ వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆస్తి పన్నును వడ్డీ బకాయిలతో చెల్లించినవారికి... వచ్చే ఆర్థిక సంవత్సరానికి సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ కి సంబందించి... గ్రామ పంచాయతీ పరిధిలో 35,615 దరఖాస్తులు రాగ .. అందులో 3713 మంది రుసుము చెల్లించారని.. అలాగే..జనగామ, ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో 22553 దరఖాస్తు లు రాగ... 1013 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారని ... జనగామ పరిధిలోని కూడా కి సంబందించి 3241 దరఖాస్తు లు రాగ... ఇప్పటి వరకు 341 మంది ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించారని.... ఇప్పటివరకు దాదాపు 640 మందికి ప్రొసీడింగ్ లను జారీ చేశామని.. మిగతావారికి కూడా త్వరగా ప్రొసీడింగ్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎల్ఆర్ఎస్ రుసుము పైన 25 శాతం ఉన్న రాయితీ కూడా మరో 4 రోజుల్లో ముగియనుందని... ఈ అవకాశాన్ని కూడా దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రినీ కలిసిన...

## తెలంగాణ వైయస్ జగన్ అభిమాని: బొడ్డు ప్రవీణ్...

**జనగామ,మార్చి 27(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

గురువారం రోజున ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని... తాడిపల్లి వారి నివాసంలో జగనన్నను కలిసి 15 సంవత్సరాలుగా... తెలంగాణలో పార్టీ గురించి పనిచేస్తున్న మమ్మలను గుర్తించాలని... వారిని అన్ని విధాలుగా మీ సహకారం. మీ ఆశీర్వాదం... తెలంగాణ అభిమానుల కు ఉండాలని... జగనన్నకు నేను తెలంగాణలో చేసినటువంటి కార్యక్రమాలను తెలియజేసి... జగనన్న నీకు నేను అన్ని విధాలుగా అండగా ఉంటానని... ఇప్పుడు ఏ సహాయం కావాలన్నా నేను ఉన్నానని... పార్టీ నీకు అన్ని విధాలుగా సపోర్ట్ గా ఉంటుందని ధైర్యం చెప్పారు. జగనన్న కలవడం చాలా ఆనందంగా ఉంది... మంచి మనసున్న మహా నాయకుడిని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు



## విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయండి

### :- ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

**గోదావరిఖని మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి ):-**



అసెంబ్లీ సమావేశాల చివరి రోజు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఎప్పుడో నిజాం కాలంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సారథ్యంలో 62 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ను రామగుండంలో నిర్మించిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో 1౮800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అది కాకుండా యాదాద్రి కి తరలించడం విడ్డూరంగా ఉందన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభం నుంచే రామగుండంలో 1౮800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నామన్నారు.ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మిస్తామని ఎనౌన్స్ చేశారన్నారు.అయితే నేరుగా రామగుండంకు వచ్చినప్పుడు కూడా 1౮800 త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. వెంటనే ప్లాంట్ ఏర్పాటుకు తగిన సన్నాహాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ ను రెగ్యులర్ చేయాలని కోరారు.

## మహిళను వేధిస్తున్న వ్యక్తి అరెస్ట్

**గోదావరిఖని మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

గురువారం సుందిళ్ల గ్రామానికి చెందిన బోగిరి విజయ్ కుమార్. తండ్రి రాములు అను వ్యక్తి గత కొంతకాలంగా గంగానగర్ కు చెందిన ఒక మహిళను వేధిస్తున్నాడని ఆ మహిళా బుధవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారించి గురువారం రోజున విజయ్ కుమార్ ను పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది.ఈ కేసులో మహిళ తెలిసినతనని ఫోన్లో మాట్లాడినందుకు అట్టి ఫోన్ రికార్డును ఆసరాగా చేసుకొని ఆ మహిళను వేధించడం మొదలు పెట్టినాడు.ప్రజలందరికి పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి. ముఖ్యంగా మహిళలకు ఆడపిల్లలకి తెలిసిన వ్యక్తులైన,తెలువని వ్యక్తులతోనైనా ఫోన్లలో, సోషల్ మీడియాల లో ఎక్కువసేపు మాట్లాడటం కానీ, మెసేజ్లు పంపడం కానీ, ఫోటోలు షేర్ చేయడం గానీ చేయకూడదని, వాటి వల్ల సమస్యలు ఎదురవుతాయని తెలియజేస్తున్నాం.సోషల్ మీడియాలో మహిళలు ఎలాంటి ఫోటోలను గాని, వీడియోలను గాని పోస్ట్ చేయరాదని, ముఖ్యంగా వారి కుటుంబానికి సంబంధించిన ఫోటోలను పోస్ట్ చేయరాదని తెలియజేస్తున్నాము. సైబర్ నేరస్తులు మహిళల, ఆడపిల్లల యొక్క ఫోటోలను మార్ఫింగ్ చేసి వారిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తారు. కాబట్టి ఎవరు కూడా సోషల్ మీడియాలో ఫోటోలను వీడియోలను పోస్ట్ చేయరాదని వన్ టౌన్ సీఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




# వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


### అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్), సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్

### తాసిల్దార్, వ్యవసాయ కార్యాలయం ముందు రైతుల ధర్నా


**నారాయణపేట, మార్చి 27**

**(ప్రజా అక్షరం ప్రతినిధి )**

మద్దూరు మండల పరిధిలో గల నందిపాడు, పల్లెర్ల, లకాయ పల్లి తదితర గ్రామ శివారులలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షం( వడగళ్ల వాన )కు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయు కె ఎస్ ) మద్దూరు మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం నందిపాడు, పల్లెర్ల, దానమ్మ తాండ గ్రామ రైతులతో తహసిల్దార్ కార్యాలయం, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ మహేష్ గౌడ్ గారికి, వ్యవసాయ అధికారి గార్లకు వడగళ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దూరు సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నర్సింలు, ఏఐయుకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి నారాయణ మాట్లాడుతూ నందిపాడు పల్లెర్ల గ్రామ శివారు భూములు 250 ఎకరాలకు పైగా రైతులు వరి సాగు చేశారు. ఇందులో దాదాపు 150 ఎకరాలలో వరి పంట, ఐదు ఆరు ఎకరాలు కీరదోస, మామిడి పంటలు వడగళ్ళ వర్షానికి కోతకొచ్చిన పంట నేలపాలవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు.రైతులు అనేక కష్టనష్టాలకోర్చి ప్రభుత్వం రైతు పెట్టుబడి సహాయం (రైతు భరోసా) చేయకపోయినా, వడ్డీలకు అప్పులు తీసుకువచ్చి తమ పొలాలలో వరి, కీరదోస వేయడం జరిగింది. కీర దోస కు ఎకరాకు 60, 70 వేల పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. వరి పంట ఒక ఎకరాకు 40 వేలు పెట్టుబడి పెట్టి ఎండలు ముదురుతుండడంతో బోరుపావులు నీరుఇంకి నీరు తగ్గడంతో రైతు బోరు ద్వారా వస్తున్న బొట్టు బొట్టు నీటిని రాత్రింబవళ్లు కష్టపడి మడి మడి పారించి, అడవి పందుల బెడద నుండి పంటను రక్షించుకుంటూ పంటను ఒక రకంగా చంటి బిడ్డవోలే కాపాడుతూ వారం, 15 రోజులు అయితే పంట కోతకు వస్తుంది చేసిన అప్పులు కట్టి మిగిలిన పంటను తినడానికి ఉంటుందని కొంత సంబరపడుతున్న సందర్భంలో మాయదారి మహమ్మారి లాంటి గాలి, ధూళి, దుమారం తో పాటు వర్షం వడగళ్ళు కురవడంతో కోతకొచ్చిన పంట నెలపాలయ్యింది. దీనితో రైతు దిక్కుతోచని స్థితిలో బోరునా విలపిస్తున్నారు. కీర దోస పెట్టిన రైతులు ఈసారి చేను బాగా ఎదిగి వచ్చింది కీర పూత పిందె బాగా పట్టింది కాబట్టి దిగుబడి ఎక్కువ మొత్తంలో వస్తుంది ఈసారి అప్పులు చెల్లించి పిల్లల పెండ్లి చేయవచ్చునని భావించారు. కానీ వడగళ్ల వాన వారి పాలిట శాపమై కడగళ్ల ను మిగిల్చిందన్నారు. ప్రభుత్వం భీమా చెల్లించి ఉంటే రైతుకు కొంత ఊరట ఉండేది అన్నారు. రైతులు పెట్టుబడులు పెట్టి చేతికొచ్చిన పంట నష్ట పోవడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాడు. కాబట్టి ప్రభుత్వం రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు ముఖ్యంగాజిల్లా కలెక్టర్ గారు దీనిపై స్పందించి వెంటనే నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి వారికి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగంతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు A.నరసింహులు రైతు సంఘం మండల నాయకులు బి కిష్టప్ప, బి ఆంజనేయులు, రైతులు గొల్ల గంగప్ప, దిద్ది మైపాల్ ,పి. రాజు, బి రాములు, గుండప్ప, మదరప్ప, పెద్ద చెన్నప్ప, పీర్ సాబ్, మొగులప్ప, రాములు, ఆశప్ప, తాండ నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.









# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్.

### పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు

### స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి

### నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి

### సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి

**నారాయణపేట, మార్చి 27**

**(ప్రజా అక్షరం ప్రతినిధి )**

సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్దిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెూటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశం లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగవార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులలో సృజనాత్మకతను పెంచే కార్యక్రమాలు చేపట్టాలి





## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, మార్చు 27 (ప్రజా అక్షరం ప్రతినిధి)

విద్యార్థులలో సృజనాత్మకతను పెంచే కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ల నైపుణ్యాల ప్రదర్శన వేదిక విద్యా కదంబం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమలు జరుగుతున్న మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన కార్యక్రమాలకు అనుగుణంగా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను సందర్శించి, విద్యార్థులు చేస్తున్న వివిధ కృత్యాల్లో పాలుపంచుకొని, వారిని పలు రకాలుగా ప్రశ్నిస్తూ, విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టి , విద్యార్థులను అభినందించారు. జట్టుకృత్యాలలో విద్యార్థులతో మమేకమై ఈ




కృత్యాల ద్వారా ఆనందం పొందుతున్నారా ? అని అడగడంతో పాటు, మధ్య మధ్యలో పిల్లలను చదివే సామర్థ్యాన్ని పరీక్షించారు. ఆంగ్లమును అనర్గళంగా చదివే విద్యార్థులను చూసి ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చింతల్ దిన్నె పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన మౌఖిక గణితానికి ప్రత్యేకంగా అభినందించారు. ఏడాదిపాటు నిర్వహించిన కార్యక్రమాలను ఈ విధంగా ఘనమైన ముగింపు కార్యక్రమం చేయడం బాగుందని, ఇదే స్ఫూర్తితో రానున్న విద్యాసంవత్సరం మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. విద్యాశాఖ పట్ల ప్రత్యేక దృష్టి ఉన్న కారణంగానే మన జిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధన సాగుతుందని, ఇలాంటి మరెన్నో వినూత్న కార్యక్రమలు జిల్లా విద్యాశాఖ నుంచి చేయాలని, అందుకోసం తన వంతు సహకారం అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో ఆంగ్ల నైపుణ్యాలు పెంపొందించుటకు ప్రవేశపెట్టిన యంగ్ ఆరేటర్స్ కార్యక్రమం ఆరంభంలో కొంత ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, బాలల దినోత్సవం రోజు నిర్వహించిన కార్యక్రమం ద్వారా కొంత మెరుగుపడినట్లు, నేడు ఒక స్థాయి మేరకు ఫలితాలు సాధించిందని, ఉపాధ్యాయలలో కొంత కొత్తదనం కనిపించిందని,ఇది ఒక నిరంతర ప్రక్రియ అని, ఈ కార్యక్రమం మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలు జిల్లా ద్వారా అందుతాయని, పిల్లల నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వివిధ పాఠశాల ఉపాధ్యాయులను, హెచ్ ఎం లను, సహకరిస్తున్న అలోకిత్ ఫౌండేషన్ సభ్యులైన సాయి ప్రమోద్, యదునందన్ తదితరులను ఆమె అభినందించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి కలెక్టర్ వీక్షించారు. సీఎం, జిల్లా కలెక్టర్ గా వ్యవహరిస్తూ ఇద్దరు విద్యార్థులు చేసిన ప్రదర్శన చాలా బాగుందని జిల్లా కలెక్టర్ ఆ ఇద్దరు చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజులు, ఏఎమ్ఓ విద్యాసాగర్ ఎమ్ ఈ ఓ లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను...

## ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి...

## స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్....

జనగామ/బచ్చన్నపేట మార్చి 27 జిల్లా ప్రతినిధి):-

గురువారం రోజున జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో... ఆరు గ్యారంటీల పథకం వెంటనే అమలు చేయాలని... మండలంలో ఉన్న ప్రజానీకం స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని... స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి... వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండవెంకటేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని... ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని... గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు... ఇళ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసి... ఇల్లు కట్టి ఇవ్వాలని రేషన్ కార్డు లేని కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని... పింఛన్లు వెంటనే ఇవ్వాలని... 2016 నుండి 4016 వికలాంగులకు4016 నుండి6016వరకు పెంచి ఇవ్వాలని... గ్రామాలలో మౌలిక వసతులు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మౌలిక వసతులు కల్పించాలని... సిసి రోడ్లు అలాగే వీధిలైట్లు అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి... ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అలాగే ఈ మండలంలో వరి పంట పొలాలు వేల ఎకరాలు ఎండిపోయి రైతులు ఎకరానికి 30 వేల నుండి 50 వేల వరకు పెట్టుబడి పెట్టి ఉన్నారని... ప్రభుత్వం వెంటనే




ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి... ఎనమరేషన్ చేయించి... 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నలపురం ఎల్లయ్య, బైరగోని బలరాములు, ఇంజ ఎల్లయ్య, గోలకొండ ఈదమ్మ, నాయకులు శ్రీపతి మల్లయ్య, కుడుదల సిద్దయ్య, జేరిపోతుల జగన్, పగటిపల్లి పరుశరాములు, బత్తులచంద్రయ్య, కట్ట రవి, రామగళ్ళ మల్లేష్, నీల మణెమ్మ, మల్లం అంజమ్మ, కడప లక్ష్మి, బూరెల దుర్గమ్మ, మోత్కూరు ఎల్లమ్మ, గడ్డల ఎల్లవ్వ, గంగ గరమైన బుచ్చమ్మ, బండ పోచమ్మ, పాకాల కవిత, ఎల్లమ్మ, వద్ది మీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో భారీ మోసం

గోదావరిఖని మార్చి 27

(ప్రజా అక్షరం ప్రతినిధి):-

ఆన్లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో మోసపోయిన ఒక వ్యక్తి 2024 -11-01రోజున, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఒక వ్యక్తి ఇట్టి మోసగాళ్ళ చేతిలో చిక్కుకొని 57,13,332 రూపాయలు మోసపోయి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కి రాగా డిజి,,షికా గోయల్ ఆదేశాల మేరకు మరియు రామగుండం పోలీస్ కమిషనర్ ఐపిఎస్ ఎం అంబర్ కిషోర్ జా ఆదేశాల మేరకు వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ యం.వెంకటరమణ డీ ఎస్ పి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినారు.ఇట్టి పరిశోధనలో డీస్పీ మరియు జె.క్రిష్ణముర్తి ఇన్స్పెక్టర్ సిబ్బంది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని నపవాడి గ్రామం,రహతా మండలం,ఆహుల్యానగర్ ఓల్డ్ అహ్మద్నగర్ జిల్లా,మహారాష్ట్ర రాష్ట్రం, నందు పట్టుకొని విచారించగా అతని పేరు శుభం నవనాథ్ షెల్కే,తండ్రి : నవనాథ్ ఏకనాథ్ షెల్కే, వయస్సు: 20 సంవత్సరాలు, వృత్తి: స్టూడెంట్ నివాసం :నపవాడి గ్రామం,రహతా మండలం,ఆహుల్యానగర్ ఓల్డ్ అహ్మద్నగర్ జిల్లా,మహారాష్ట్ర రాష్ట్రం, ఇతడు జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో టెలిగ్రామ్ లో పరిచయమైన ఒక వ్యక్తికి ఇతడి పేరు మీద అకౌంట్ ఓపెన్ చేసి అకౌంట్ పాస్ బుక్ మరియు ఎటిఎం అతనికి ఇచ్చి ఇట్టి అకౌంట్ ఇచ్చినందుకు గాను నెలకు 5000 రూపాయలు కమిషన్ తీసుకుంటూ ఇలా వచ్చిన డబ్బులను అతని అవసరాలకు జల్సాలకు వాడుకుంటున్నాడు.ఆ నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ యం.వెంకటరమణ డీ ఎస్



పి ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల ప్రజలు ఎవరు కూడా ఆన్లైన్ గేమ్స్ మరియు ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ , లోన్ యాప్స్ , డిజిటల్ అరెస్ట్ , మల్టీ లెవెల్ మార్కెటింగ్ , క్రిప్టో కరెన్సీ , ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఓటిపి, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ లను నమ్మి మోసపోకూడదు. సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్ లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకూడదు మరియు సైబర్ మోసాలకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, డి ఎస్ పి యం.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

# కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న జడ్జి ప్రియాంక

## గోటితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకు అందజేశారు

## రామయ్య కల్యాన తలంబ్రాలలో పాల్గొనడం నా అదృష్టం అన్న జడ్జి

## రామకోటి రామరాజు కృషి అమోగమన్న జడ్జి ప్రియాంక

గజ్వేల్ మార్చి 27

(ప్రజా అక్షరం స్టేట్ బ్యూరో):-

భద్రాచల సీతారాముల కళ్యానానికి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అందించే కోటి తలంబ్రాల దీక్షలో గురువారం నాడు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి. ప్రియాంక పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు తన నివాసంలో అందజేసి రామభక్తిని చాటుకున్నారు. అనంతరం జడ్జి ప్రియాంక గారు మాట్లాడుతూ మొదటి సారిగా నేను ఈ గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. మనము భద్రాచలం వెళ్లలేకపోయినా కూడా మన చేతులతో ఓలిచిన తలంబ్రాలు భద్రాచల సీతారాముల కల్యానానికి వెళ్లడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. బిజీగా ఉన్నా కూడా రామభక్తికి సమయం ఇచ్చినందుకు జడ్జి కీ రామకోటి సంస్థ ద్వారా సీతారాముల జ్ఞాపికను అందజేసి రామకకోటి రామరాజు సన్మానించారు.



# ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే ఆల..

దేవరకద్ర, మార్చి 27 (ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక జామియా మజీద్ లో షేక్ అబ్దుల్ జహంగీర్ ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జామే మజీద్ లో ఖురాన్ ను కంఠస్థం చేసిన హాఫీజ్ తో పాటు మౌజన్ లకు మాజీ ఎమ్మెల్యే ఆల శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కేసులకు బయపడేది లేదు...టిఆర్ఎస్వి

రామన్నపేట మార్చి 27 (నోముల శంకర్) ప్రజాక్షరం ప్రతినిధి



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పై నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా కండిస్తున్నాం... టిఆర్ఎస్వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ పత్రికా ప్రకటనలో తెలిపినారు

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు..

దేవరకద్ర, మార్చి 27

(ప్రజా అక్షరం న్యూస్)



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో గురువారం సాయంత్రం ఉపవాస దీక్షలున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. స్థానికులైన ప్రైవేట్ వైద్యుడు ఖమ్రుద్దీన్ ఈ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో స్థానిక ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన జాంబవ మహాసేన నీర్నంల

రామన్నపేట మార్చి 27 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి

చిప్పలపల్లి ముత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన :: లిజాంబవ మహాసేన రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం అకాల మరణం పొందింది చిప్పలపల్లి ముత్తయ్య కుటుంబానికి 12200 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీరునెముల, ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద బాసటగా నిలుస్తామని జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరుపేదలకు చేదోడు వాదోడుగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, చిప్పలపల్లి రవీందర్, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి తదితరులు పాల్గొన్నారు



# జిల్లా పంచాయతీ అధికారికి ఘన సన్మానం

నారాయణపేట, మార్చి 27 (ప్రజా అక్షరం ప్రతినిధి )

నారాయణపేట జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) కృష్ణ పదవి విరమణ కార్యక్రమం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై డీపీఓ కృష్ణ జిల్లాకు అందించిన సేవలను గుర్తు చేశారు. ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, కానీ ఉద్యోగ పరంగా మనం ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయన్నారు. అంతకు ముందు పలువురు జిల్లా అధికారులు, ఎంపిడివోలు, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో డీపీఓ తో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో డీపీవో చూపిన నిబద్ధత, చిత్తశుద్ధిని వారంతా కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి , డిప్యూటీ సీఈవో జ్యోతి, డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ యోగానంద్, డి ఎ వో జాన్ సుధాకర్, పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్, డీ ఈ ఓ గోవిందరాజులు, డి ఎల్ పి ఓ సుధాకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, సాంఘిక సంక్షేమ అధికారి ఉమా పతి, ఎంపీడీవోలు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




# రాజపేటలో అక్రమ దర్గా షెడ్డు నిర్మాణం తొలగించాలి......

అధికారులు స్పందించకపోతే బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కూల్చివేతలు...

కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**రాజాపేట,మార్చి 27 (ప్రజా అక్షరం):-**





तरुण कुमार चक्रवर्ती
తరుణ్ కుమార్ చక్రవర్తి
Tarun Kumar Chakravarthy

अपर निजी सचिव
कोयला एवं खान मंत्री
भारत सरकार
Additional Private Secretary to Minister of Coal & Mines Government of India

Ref:MoCoal&Mines/Gen/Hyd/T562/2024/4452 Dated: 26th Dec '2024

To,
The Collector & Dist. Magistrate
Yadadri – Bhuvanagiri Dist.

Sir,

Subject: Request to stop illegal construction of Durgah in Rajapet Mandal HQ - Forwarding the request for taking necessary action – Reg.

<<>>

The camp office of Hon'ble Minister of Coal & Mines, Govt. of India, Shri G. Kishan Reddy, Govt. of India is in receipt of a representation, which is self-explanatory from Shri Emmadi Om Prakash (Mobile No. 9989273118) regarding request to stop the illegal construction of Durgah which is planned in Rajapet Mandal HQ.

As desired by the Hon'ble Minister, I am to forward the representation of Shri Emmadi Om Prakash, with a request to kindly examine and do the needful on the request, as per norms, please.

With regards,

Yours sincerely,

(TARUN KUMAR CHAKRAVARTHY)
(Contact#79953 71903)

Encl: As above.

రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడకు ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా చేపడుతున్న దర్గా షెడ్డు నిర్మాణం తొలగించాలంటూ బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్ కోరారు. గురువారం ఇమ్మడి ఓం ప్రకాష్ విన్నపం మేరకు కేంద్రమంత్రి మిషన్ రెడ్డి స్పందిస్తూ అక్రమ దర్గా షెడ్డు నిర్మాణం పట్ల జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా లిఖితపూర్వకంగా స్పందించిన లెటర్ ను బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్ కలెక్టర్ కు అందజేసిన సందర్భంగా మాట్లాడారు. అక్రమ షెడ్డు నిర్మాణం గతంలో కూల్చివేయగా, తిరిగి అధికారుల నిర్లక్ష్యంతో నిర్మాణం చేపడుతున్నారని శ్రవణ్ అన్నారు. గతంలో తహసిల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపిఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ స్పందనలేదని విమర్శించారు. ప్రశాంత వాతావరణమైన రాజాపేట లో అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యం వల్ల అశాంతి నెలకొనే ప్రమాదం ఉందని మార్కశ్రవణ్ చెప్పారు. సున్నితమైన ఇట్టి అంశాన్ని మత ఘర్షణలకు తావీయకుండా అధికారులు అక్రమ షెడ్డు నిర్మాణం తొలగించాలని లేనిపక్షంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తొలగించబడుతుందని శ్రవణ్ హెచ్చరించారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

గంటల వ్యవధిలో దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

3ద్విచక్ర వాహనాల స్వాధీనం

**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/మార్చ్ 27 (ప్రజా అక్షరం)**



గంభీరావుపేట మండలం జగదాంబ తండ గ్రామానికి చెందిన బాధావత్ గోపాల్ బుధవారం రాత్రి 8 గంటలకు పనులు ముగించుకొని అతని కోళ్ల ఫారం లోపల తన బైకును ఉంచి గేటు తాళం వేసి ఇరోజు ఉదయం 5 గంటలకు లేచి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు తన 30000 విలువగల బైకును ఎత్తుకు వెళ్ళినారని స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి సాక్షులను విచారించిన అనంతరం ఈరోజు వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు కామారెడ్డికి చెందిన మహమ్మద్ మునీర్ గంభిరావుపేట మరియు కామారెడ్డి కి చెందిన మరో 2 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నారు అనంతరం నిందితుని అరెస్టు చేసి రిమాండ్ తరలించరు.అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించి దొంగతనాల కట్టడికి సహకరించగలరని,ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యం వ్యవహరించిన ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,పిసి బాల శ్రీనివాస్ ను ఎస్ఐ శ్రీకాంత్ అభినందించారు



# తహసిల్దార్ ను సత్కరించిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పులి చంద్రమౌళి

**రాజపేట, మార్చి 27 (ప్రజా అక్షరం):-**

రాజపేట మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రకర్ అనిత ను గురువారం రాజపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి చంద్రమౌళి బృందం శాలువాతో సత్కరించారు. రాజపేట మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఛాంబర్ లో అభినందనలు తెలుపుతూ సత్కరించగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, జగదీష్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులున్నారు.



# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి

**రాజాపేట,మార్చి 27(ప్రజా అక్షరం):-**



న్యాయమైన సమస్యల సాధన కోసం పోరాటం చేస్తున్న వారిని అక్రమ అరెస్టులకు భయపడేది లేదని మరియు రేవంత్ రెడ్డి సర్కారుకు అలవాటు అయిపోయిందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. గురువారం రాజాపేట మండలం జాల గ్రామం లో ఉదయం స్వగృహం నుండి గుంటి మధుసూదన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. సొంత పూచికత్తు పై విడుదల చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెండింగ్ బిల్లుల మంజూరి కోసం సర్పంచులు చేస్తున్న న్యాయపోరాటం అక్రమ అరెస్టులతో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అక్రమ అరెస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం విమర్శకు గురవుతూ ప్రజల్లో చులకన భావం ఏర్పడిందన్నారు.

# పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు మార్గం సుగమం...!





## మైక్రో - గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభం...!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!

**జనగామ,మార్చి 27**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**



గురువారం, జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ ఆధ్వర్యంలో మైక్రో - గ్రిడ్ సౌర ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొనగా, పాఠశాల విద్యార్థులు స్వాగత నృత్యంతో ఘనంగా కలెక్టర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో రూ. కోటి అరవై లక్షలతో ఈ గ్రామంలో 100 ఇళ్లకు సౌర ప్యానెల్ లు, అలాగే 100 సౌర వీధి దీపాలు, పాఠశాలలో కూడా పది సౌర ప్యానెల్ లను అమర్చారని తెలిపారు. గత ఏడు కూడా నర్మేట మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించారని, రెండో ప్రాజెక్టు కింద ఇక్కడ నెలకొల్పారని అన్నారు. ఇదే విధంగా మరిన్ని గ్రామాలను దత్తత తీసుకొని, సౌర ప్రాజెక్టును చేపడుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలని కోరారు. అలాగే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద గృహాలకు కనెక్షన్ తీసుకోవచ్చని, బ్యాంకు రుణ సదుపాయం ఉందని, రాయితీ కూడా వీటికి లభిస్తుందని, అలాగే గ్రామాల్లో, పాఠశాలలో, పొలాల వద్ద కూడా ఈ సౌర ప్లాంట్ లను ఏర్పాటు చేసుకోవచ్చని, అందుకోసం ఈ పీఎం సూర్య ఘర్ వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకోవాలని, ఈ పథకం పట్ల మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్టు ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా పునరుత్పాదక శక్తి వనరుల వినియోగంతో పచ్చని భవిష్యత్తుకు దోహదపడుతుందని వెల్లడించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులు రూపొందించిన సౌర శక్తి ప్రాజెక్టు నమూనాను కలెక్టర్ వీక్షించి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అంతకుముందు యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సహకారంతో సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ చేయూతతో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, పాఠశాల హెడ్ మిస్ట్రెస్ వీరాంజని, యూత్ ఆఫ్ ఇండియా ఎన్జీవోస్ సంస్థ సభ్యులు శైలేష్, సాయి, రాజు, చంద్రశేఖర్, సేల్స్ ఫోర్స్ సాఫ్ట్ వేర్ కంపెనీ సభ్యులు సంకేత్, కిరణ్, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి

## సిపిఎం పాదయాత్ర సారథి జలల పెంటయ్య

## పల్లె పల్లె తిరుగుతున్న పాదయాత్ర ముగింపు సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు ముట్టడి జయప్రదం చేయండి

## మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

**రామన్నపేట మార్చి 27 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి**

రామన్నపేట మండల సమగ్రభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారంకై సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ఐదవ రోజుకు చేరుకోగా నీర్నెంల, నిధానపల్లి, తుమ్మలగూడెం, సర్నెనిగూడెం, వెల్లంకి గ్రామాలు పర్యటించాగా సిపిఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో యాత్రా బృందానికి ఘన స్వాగతం పలికి ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సారధి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలతో పాటు సమస్యలు కూడా స్వాగతం పలుకుతున్నాయి. గ్రామాల్లో పారిశుధ్యం, పరిపాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. నీర్నెంల గ్రామంలో ఊరికి మంచినీటిని అందించే ట్యాంక్ మెట్లు శిదిలామై సంత్సరం గడుస్తుండగా పైకి ఎక్కరాక అలాగే వదిలేయడంతో కోతులు ఎక్కి నీటిలోనే మాలమూత్రాలు విసర్జిస్తున్నాయని వాటినే ఊరంతా వాడుకుంటుందన్నారు. దాంట్లో పడి చనిపోతే ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే ప్రభావం ఉందన్నారు. నిధానపల్లి, తుమ్మలగూడెం గ్రామాల్లో మిషన్ భగీరధ నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం వంద రూపాయలు కూలీ కూడా పడటంలేదన్నారు. తుమ్మలగూడెం చెర్వు కింద తూములు శిదిలావవస్థకు చేరి ప్రమాదంగా మారాయన్నారు. గ్రామాల లింకు రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో బస్సులు తిరగకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పాదయాత్రలో వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారంకై తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రజాసమస్యల కోసం సిపిఎం చేసిన పాదయాత్రలో గ్రామాల్లో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలతో మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం పిలుపునిచ్చారు. సంబంధిత అధికారుల దృష్టికి సమస్యల్ని తీసుకెళ్లి పరిష్కారం జరిగే విధంగా ధర్నా నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు సమస్యల ధరఖాస్తులతో ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, గౌరిగే సోములు, వేముల సైదులు, బోడిగె రజిత, మేడి గణేష్, శానగొండ రామచంద్రం, కొమ్ము అంజమ్మ, సమన్వయ కర్తలు వనం ఉపేందర్, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ,నాగటి ఉపేందర్,ఆవనగంటి నగేష్, నాగటి అంజయ్య, గన్నెబోయిన శ్రీనివాస్, మెట్టు శ్రవణ్, పుట్టల ఉదయ్, ఈర్లపల్లి ముత్యాలు, గంటెపాక శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఆపదొస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులే

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

## నీర్నెములలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభ

**రామన్నపేట మార్చి 27 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి**



నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలకు ఆపద వస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులేనని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్రలో భాగంగా రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో బుదవారం రాత్రి జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం ప్రజల ఓట్ల కోసం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ ఒక్క పార్టీ కృషి చేయడం లేదని ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం ప్రజలతో మమేకమై ఆపద వస్తే వారికి అండగా నిలిచేది ఎర్రజెండా నేనని అన్నారు.పాలకవర్గాలు ప్రజలను కేవలం ఓటర్లుగానే చూస్తున్నారని విమర్శించారు. చట్టసభల్లో ప్రజా సమస్యల గురించి ప్రస్తావించే నాయకులు లేరని ఏ గ్రామానికి వెళ్లిన సమస్యలు కోకోల్లలుగా ఉన్నాయని, అనేక ఆశలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. పోరాడే వారికే గ్రామాలలో పట్టం కట్టే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులకు అవకాశాలు ఇవ్వాలని ప్రజల్ని కోరారు.పల్లె పల్లె తిరిగి ప్రజా సమస్యల్ని అధ్యయనం చేసే మండల నాయకత్వనికి అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం పైళ్ళ ఆశయ్య ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి పాలన చేస్తున్నదని సిపిఎం తెలంగాణ రాష్ట్ర గ్రామ సభ్యులు పైల ఆశయ అన్నారు వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రైతు రుణమాఫీ,రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహాలకు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని మహాలక్ష్మి పేరిట 2500 ప్రతి మహిళకు ఇస్తామని చెప్పి వాటి కోసం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం కేవలం ఎన్నికల్లో గెలవడం కోసం హామీలుగానే ఇచ్చారని విమర్శించారు పాదయాత్ర బృందం గ్రామంలో పర్యటించి పలు సమస్యలను పరిశీలించడం జరిగింది గ్రామ ప్రజలందరికీ మంచినీటిని అందించే ట్యాంకులు మెట్లు లేక గత రెండు సంవత్సరాల నుండి శుభ్రతకు కు నోచుకోలేదని ట్యాంకుల పైన మూతలు లేకపోవడంతో కోతులు అందులోనే స్థానాలు చేస్తూ కలుషితం చేస్తున్నాయని అట్టినీటినే గ్రామ ప్రజలందరూ స్నానాలకు భోజనం వండుకోవడానికి వాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు అలాగే నుండి కొత్తగూడెం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆసిఫ్ నగర్ 100 సంవత్సరాలకు పైబడిన ఆలాద్రి బ్రిడ్జి నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, తలుపుల వద్ద నూతన బ్రిడ్జి వంతెన నిర్మించాలని పాదయాత్ర బృందం డిమాండ్ చేయడం జరిగింది నీర్నెముల శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో పాదయాత్ర బృందం రథసారధి జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం బోయిని ఆనంద్ కందుల హనుమంతు గౌరిగి సోములు గన్నెబోయిన విజయభాస్కర్ వేముల సైదులు మేడి గణేష్ చానకొండ రాము బొడిగ రజిత కొమ్ము అంజమ్మ మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు నగేష్ సిపిఎం గ్రామ శాఖ నాయకత్వం బండ జగన్మోహన్ రెడ్డి,బోయిని మల్లేశం, నాగటి లక్ష్మణ్, నాగటి మహేష్, బల్లెం సత్తయ్య,ఆవులమల్లేష్ ఏశబోయిన రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by bhupathi; Srinivas , H.NO-1-111,village burugupally, Mandel Rajapet,District Yadhagiri Bhuvanagiri, Telangana-508105 Editor; BhupathiSrinivas, RNA Tel Tel 20684